# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 130 మంగళవారం 17-02-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రై కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రిపోర్టర్లు కావలెను
- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
Contact No: 98497 07349


## ఆంధ్రాలో కలిపిన 5 గ్రామాలను తిరిగిచ్చేయండి..



తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ కావడం ఆసక్తికరంగా మారింది. రాష్ట్రాల విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన 5 గ్రామాలను తిరిగి తెలంగాణలో కలిపేందుకు సహకరించాలని మంత్రి తుమ్మల కోరారు. అంతేకాకుండా తిరుమలలో తెలంగాణకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును.. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం కావడం రాజకీయాల్లో తీవ్ర ఆసక్తిని కలిగిస్తోంది. అమరావతిలోని ఉండవల్లిలో చంద్రబాబు నివాసానికి వెళ్లిన తుమ్మల.. ఆయనతో భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన భేటీలో రెండు రాష్ట్రాలకు మధ్య పలు ముఖ్యమైన అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణ సరిహద్దుగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి చర్చించినట్లు సమాచారం. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజనలో భాగంగా ఏపీలో కలిపిన 5 గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో తిరుమల శ్రీవారి సన్నిధిలో తెలంగాణకు 5 ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం చంద్రబాబును తుమ్మల కోరారు. అదే సమయంలో ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆలయ నిర్మాణానికి సహకరించాలని సీఎం చంద్రబాబును మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఖమ్మం జిల్లా పెద్దవాగు పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చులో 85 శాతం నిధులను విడుదల చేయాలని కోరారు. మరోవైపు.. సత్తుపల్లి, కొవ్వూరు రైల్వేలైన్, పెనుబల్లి, అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలని అడిగారు. పోలవరం ప్రాజెక్టులో భాగంగా భద్రాచలం ముంపునకు గురి కాకుండా ఉండేందుకు నిర్మించిన కరకట్టకు సంబంధించి.. ఆంధ్రప్రదేశ్‌లో కలిసిన భూభాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో కలిపిన 5 గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయడం.. పెద్దవాగు ప్రాజెక్టుతోపాటు.. పలు రైల్వే లైన్లు, నేషనల్ హైవేలపై చంద్రబాబుతో తుమ్మల చర్చించారు. ఏలూరు-కొత్తగూడెం, జగ్గయ్యపేట జాతీయ రహదారి పనులను వేగంగా పూర్తి చేయడం కోసం చొరవ చూపాలని పేర్కొన్నారు. భద్రాచలం అభివృద్ధి చెందడంలో ఆ 5 గ్రామాలు చాలా కీలకమని.. చంద్రబాబుకు తుమ్మల వివరించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, ఉష్ణ గుండాల, ఎటపాక, పిచుకలపాడు గ్రామాలను తెలంగాణలో కలపాల్సిన అవసరం ఉందని.. మంత్రి తుమ్మల గతంలోనే కేంద్ర హోం శాఖకు లేఖ రాయడం గమనార్హం. భద్రాచలం పట్టణం ఒక్కటి మాత్రమే తెలంగాణ భూభాగంలోనే ఉండగా.. మిగిలిన గ్రామాలు ఏపీలోకి వెళ్లాయని పేర్కొన్నారు. ఆ ఐదు గ్రామాల ఆవాసాలు భౌగోళికంగా రెండు వైపులా తెలంగాణ భూముల మధ్య ఉన్నాయని వెల్లడించారు. గోదావరి నది, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉండటంతో.. పాలన పరంగా కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయనే వాదన ఉందని గుర్తు చేశారు.

# సొంతింటి నిర్మాణానికి ప్రభుత్వం ఎంత ఇస్తుంది?

## ఎవరు అర్హులు? ఎలా అప్లై చేసుకోవాలి?



పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్లు పథకం' అమలు చేస్తోంది. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు కూడా ఈ పథకానికి అర్హులే. నియోజకవర్గానికి 3,500 చొప్పున తొలి విడతలో 4,16,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. పూరిగుడిసెలు, తాత్కాలిక ఇళ్లలో ఉంటున్నవారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. సొంత స్థలం ఉన్నవారికి తొలి దశలో ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పనుల పురోగతిని అప్‌డేట్ చేస్తుండగా.. ఏఐ సాంకేతికతో అక్రమాలను గుర్తించి, చర్యలు తీసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర కీలక వివరాలు.. సొంతిల్లు నిర్మించుకోవడం అనేది ఎలాంటి వారికైనా ఒక అపురూపమైన కల. మరి పేదలకు సొంతిల్లు నిర్మించుకోవడం అనేది చాలా పెద్ద కల. పేదలకు, గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం 'ఇందిరమ్మ ఇళ్లు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నిరుపేదలైన, సొంత ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లేదా ఇంటి స్థలంతో పాటు ఆర్థిక సాయం అందిస్తారు. ఈ పథకం పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ, దరఖాస్తు స్టేటస్ తెలుసుకునే విధానం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ తదితర వివరాలు..

### ఇందిరమ్మ ఇళ్లు పథకం అంటే ఏమిటి?



తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి సహాయం అందించడమే ఇందిరమ్మ ఇళ్లు పథకం ముఖ్య ఉద్దేశ్యం. ఈ పథకం ద్వారా కింది విధంగా లబ్ధి చేకూరుస్తారు..

1) ఆర్థిక సహాయం: సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు.

2) స్థలం + ఆర్థిక సహాయం: సొంత స్థలం లేని వారికి ఇంటి స్థలం కేటాయించడంతో పాటు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు.

3) ఎస్సీ, ఎస్టీలకు అదనపు సహాయం: ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూ. 5 లక్షలతో పాటు అదనంగా రూ. 1 లక్ష (మొత్తం రూ. 6 లక్షలు) ఆర్థిక సహాయం అందిస్తారు.

## కొత్తగూడెం మేయర్ పీఠంపై 'ఆటో డ్రైవర్'..




ఒక సాధారణ డ్రైవర్‌గా ప్రస్థానం ప్రారంభించిన ఆ వ్యక్తి.. ఇవాళ ఒక కార్పొరేషన్ మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఆయనే కొత్తగూడెం మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మూడ్ గణేష్. ఇటీవలి ఎన్నికల్లో సీపీఐ అత్యధిక సీట్లు గెలుచుకోవడంతో మేయర్ పీఠాన్ని అధిష్ఠించింది. కార్మికుల హక్కులు, సమస్యలపై పోరాటం చేస్తూ.. పార్టీలో కీలక నేతగా ఎదిగిన ఆయన డ్రైవర్ స్థాయి నుంచి నేడు ఏకంగా మేయర్‌గా ఎన్నికై ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. రాష్ట్రంలో, దేశంలో కమ్యూనిస్ట్ పార్టీలు కనుమరుగు అవుతున్న తరుణంలో.. ఇటీవల జరిగిన తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఎర్ర జెండా రెపరెపలాడింది. అత్యధిక స్థానాల్లో విజయం సాధించిన ఎర్రదండు.. ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే కొత్తగూడెం 20వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్.. మేయర్‌గా ఎన్నికయ్యారు. అయితే ఒకప్పుడు సాధారణ ఆటో డ్రైవర్‌గా ఉన్న మూడ్ గణేష్.. ప్రస్తుతం కొత్తగూడెం మేయర్ కుర్చీపై కూర్చోవడంతో.. ఆయన ప్రస్థానం ఇప్పుడు అందరికీ ఆసక్తికరంగా మారింది. డిప్యూటీ మేయర్‌గా కాంగ్రెస్ పార్టీ తరఫున 8వ డివిజన్ నుంచి గెలిచిన లలిత కుమారి ఎన్నికయ్యారు. అయితే కొత్తగూడెం మేయర్ పీఠాన్ని చెరో రెండున్నరేళ్లు పంచుకోవాలని కాంగ్రెస్, సీపీఐలు నిర్ణయించుకోవడం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. అందులో సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు చెరో 22 స్థానాల్లో గెలిచాయి. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో మేయర్ పదవి ఎవరు చేపడతారు అనేదానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అదే సమయంలో సీపీఐకి బీఆర్ఎస్ మద్దతు ప్రకటించడంతో..

2లో

## హంగ్ మున్సిపాలిటీల్లో వీడని చిక్కుముడి..




రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలు కారణాల వల్ల ఈ 11 పురపాలికల్లో ఎన్నికలు వాయిదా పడినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అయితే వీటికి మళ్లీ ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారు అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. దీంతో గత కొన్ని రోజులుగా సాగుతున్న సస్పెన్స్ వీడలేదు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ముగిసినా.. ఇంకా పూర్తి స్థాయిలో పరిస్థితులు చక్కబడలేదు. ఈనెల 11వ తేదీన మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా.. ఈనెల 13వ తేదీన వెలువడ్డాయి. అయితే చాలా ప్రాంతాల్లో హంగ్ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఏర్పడటంతో.. అక్కడ ఎవరు మేయర్, ఛైర్మన్ పీఠాలను దక్కించుకుంటారు అనే ఉత్కంఠ కొనసాగింది. ఈ నేపథ్యంలోనే ఇవాళ ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత మేయర్, ఛైర్మన్ ఎన్నిక నిర్వహించారు. కానీ వేర్వేరు కారణాల వల్ల రాష్ట్రంలోని 11 పురపాలికల్లో ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ వాయిదా పడిన 11 మున్సిపాలిటీల్లో జనగామ, ఇల్లందు, సుల్తానాబాద్, కాగజ్‌నగర్, ఇబ్రహీంపట్నం, కేతనపల్లి, జహీరాబాద్, ఖానాపూర్, ఇంద్రేశం, డోర్నకల్, తొర్రూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. అయితే ఈ 11 మున్సిపాలిటీల్లో తిరిగి ఎప్పుడు ఛైర్మన్ ఎన్నిక నిర్వహిస్తారు అనేది మాత్రం ఇంకా ఎన్నికల అధికారులు క్లారిటీ ఇవ్వలేదు. ఇక రేపు (మంగళవారం) ఈ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇక రాష్ట్రంలో సంచలనం రేపిన జనగామ మున్సిపాలిటీలో చిత్రమైన పరిస్థితి నెలకొంది.

2లో

## 15 ఏళ్ల వయసు అమ్మాయిలున్న తల్లిదండ్రులకు అలర్ట్..

మీకు 14 ఏళ్లు నిండి 15 ఏళ్ల వయసున్న అమ్మాయిలు ఉన్నారా? అయితే మీకో అలర్ట్. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం మీ అమ్మాయిలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను వేయించనుంది. రాష్ట్రంలో మొత్తం 4 లక్షల మందికిపైగా ఈ వయసు ఉన్న కిశోర బాలికలు ఉన్నారని గుర్తించారు. వీరందరికీ టీకాలు వేయనున్నారు. అసలు ఈ వ్యాక్సిన్ ఎందుకు వేయిస్తారు. దీని వల్ల ఫలితం ఏమిటి? అనే వివరాలు తెలుసుకోవడానికి కథనాన్ని పూర్తిగా చదవండి. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 14 నుంచి 15 ఏళ్ల వయసున్న బాలికల కోసం కేంద్రంతో కలిసి ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ వయసున్న బాలికలు రాష్ట్రంలో 4 .60 లక్షల మంది వరకు ఉంటారని అంచనా. వ్యాక్సినేషన్ చేపట్టడానికి ముందు మైక్రో ప్లానింగ్ సర్వే నిర్వహించనున్నారు.

2లో

## తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..

తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పింది. సన్న వడ్లు పండించిన రైతులకు ఇస్తానన్న బోనస్ డబ్బులను విడుదల చేసింది. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులు పండించిన సన్న వడ్లకు బోనస్ కోసం రూ.514.36 కోట్ల నిధులను రిలీజ్ చేసింది. రైతులు సన్న వడ్ల సాగును పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్.. ఒక్కో క్వింటాల్‌కు కనీస మద్దతు ధర కాకుండా అదనంగా రూ.500 అందిస్తోంది. రైతులకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న సన్న వడ్ల బోనస్ డబ్బులను రిలీజ్ చేసింది. గత వానాకాలం (ఖరీఫ్ సీజన్)కు సంబంధించి బకాయి ఉన్న నిధులను తాజాగా విడుదల చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 2.17 లక్షల మంది రైతుల అకౌంట్లలోకి డబ్బులను జమ చేసింది. వీటికి సంబంధించి ఆర్థిక కేటాయింపులు చేసినట్లు తెలంగాణ పౌరసరఫరాల శాఖ వెల్లడించింది.

2లో

# కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ గా ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.







కోదాడ పట్టణ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేయుచున్న ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.



- సమన్వయంతో చైర్మన్ పదవి అందుకున్న కుసుమ వెంకటరత్నం బాబు.
- మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో చైర్పర్సన్ పదవికి ఎంపిక.
- కోదాడ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కౌన్సిలర్ లకు ధన్యవాదాలు.
- కోదాడ పట్టణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తా.
- కుసుమ వెంకటరత్నం బాబు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ ఫిబ్రవరి 16 ( జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక పీట ముడి ఎట్టకేలకు అధిష్టానం విప్పింది. కోదాడ పీఠంపై మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి లు అంగీకారం తెలుపుతూ కూర్చోబెట్టారు. గత రెండు రోజులుగా హైదరాబాదులోని క్యాంపులో పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ సమన్వయం చేసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎర్నేని వెంకటరత్నం బాబు అపార రాజకీయ అనుభవం , కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు గుర్తించారు. ఇదే క్రమంలో బాబు సహితం అగ్ర నాయకుల అందర్నీ సమన్వయం చేసుకొని పదవిని దక్కించుకున్నారు. ఎర్నేని బాబు మాజీ సర్పంచ్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవులు నిర్వహించడంతోపాటు పార్టీ పరంగా అనేక పదవులు చేపట్టారు. మున్సిపల్ ఎన్నికల ముందు నుండే ఆయన ఈ పదవిని ఆశిస్తూ అదే ప్రయత్నంలో ఉన్నారు. రిజర్వేషన్ జనరల్ మహిళా కావడంతో తన శ్రీమతి కుసుమ ను కౌన్సిలర్ గా పోటీ చేయించి ఏకగ్రీవంగా విజయం సాధించారు. ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ లు సహితం బాబు కు ప్రాధాన్యత ఇవ్వాలనే మాట కు అనుకూలంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా ఎర్నేని వెంకట్ రత్నం బాబు తమ కు అవకాశం ఇచ్చిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లతో పాటు, స్థానిక నాయకులకు, కౌన్సిలర్ లకు ధన్య వాదాలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

లాంఛన ప్రాయంగా చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక.

చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు క్యాంపు నుండి కౌన్సిలర్ లతో ఎమ్మెల్యే పద్మావతి బస్సు లో కోదాడ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ఎన్నిక పూర్తి అయ్యే వరకు ఉండి మునిసిపాలిటీ చేజారా కుండా తీవ్రంగా కృషి చేశారు. కాగా లంచనా ప్రాయంగా జరిగిన ఎన్నికలో చైర్ పర్సన్ కు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, కౌన్సిలర్ షఫీ బలపరిచారు. వైస్ చైర్మన్ కు కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా కౌన్సిలర్ షాబుద్దీన్ బలపరిచారు. మొత్తం 35 మంది కౌన్సిలర్ల లో పోటీ లేకపోవడంతో ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు చైర్ పర్సన్ గా, దేవరపల్లి మహేశ్వరి వైస్ చైర్మన్గా లాంచన ప్రాయంగా ఎన్నికయ్యారు. ఆర్డిఓ సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా చైర్మన్ గా ఎన్నికైనకుసుమ బాబు, వైస్ చైర్మన్ దేవర పల్లి మల్లేశ్వరి లను నాయకులు కార్యకర్తలు పూల మాలలు, శాలు వాలతో బొకే లతో నూతన చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాస్టర్ ట్రైనర్ పబ్బతి వెంకటేశ్వర్లు ఉన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , సీఐ శివ శంకర్ ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# 15 ఏళ్ల వయసు అమ్మాయిలున్న తల్లిదండ్రులకు అలర్ట్..



మీకు 14 ఏళ్లు నిండి 15 ఏళ్ల వయసున్న అమ్మాయిలు ఉన్నారా? అయితే మీకో అలర్ట్. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం మీ అమ్మాయిలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను వేయించనుంది. రాష్ట్రంలో మొత్తం 4 లక్షల మందికిపైగా ఈ వయసు ఉన్న కిశోర బాలికలు ఉన్నారని గుర్తించారు. వీరందరికీ టీకాలు వేయనున్నారు. అసలు ఈ వ్యాక్సిన్ ఎందుకు వేయిస్తారు. దీని వల్ల ఫలితం ఏమిటి? అనే వివరాలు తెలుసుకోవడానికి కథనాన్ని పూర్తిగా చదవండి. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 14 నుంచి 15 ఏళ్ల వయసున్న బాలికల కోసం కేంద్రంతో కలిసి ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ వయసున్న బాలికలు రాష్ట్రంలో 4 .60 లక్షల మంది వరకు ఉంటారని అంచనా. వ్యాక్సినేషన్ చేపట్టడానికి ముందు మైక్రో ప్లానింగ్ సర్వే నిర్వహించనున్నారు. దీని ద్వారా ఈ వయసున్న అమ్మాయిలు స్కూళ్లలో ఎంత మంది ఉన్నారు, బయట ఎంత మంది ఉన్నారనే వివరాలను సమగ్రంగా సేకరిస్తారు. తెలంగాణలోని క్యాన్సర్ కేసులను పరిశీలిస్తే.. మహిళల్లో ఎక్కువ మంది రొమ్ము క్యాన్సర్ బారిన పడుతుండగా.. ఆ తర్వాతి స్థానంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉంది. దీన్నే సర్వైకల్ క్యాన్సర్ అని పిలుస్తారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను సమర్థవంతంగా అడ్డుకోవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. మహిళలకు సోకే సర్వైకల్ క్యాన్సర్లలో 85 నుంచి 90 శాతం హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్లే సోకుతోంది. ఎక్కువసార్లు ప్రసవాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, చిన్న వయసులోనే పెళ్లి కావడం, లైంగిక సంబంధాల వల్ల హ్యూమన్ పాపిలోమా వైరస్ సోకుతుంది. అయితే ఇది సోకిన వెంటనే క్యాన్సర్ రాదు. వైరస్ సోకిన 10-15 ఏళ్ల తర్వాత మహిళల్లో క్యాన్సర్ బయటపడుతుంది. దీంతో అమ్మాయిలు యుక్త వయసులోకి వచ్చిన తర్వాత, లైంగిక జీవితాన్ని ప్రారంభించడానికి ముందు హెచ్‌పీవీ టీకాలు వేయిస్తే.. క్యాన్సర్‌ను అరికట్టడంలో మంచి ఫలితం ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. సర్వైకల్ క్యాన్సర్ తొలి దశలో ఎలాంటి లక్షణాలు కనిపించవు అందుకే దీన్ని సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. వ్యాధి ముదురుతున్న కొద్దీ లక్షణాలు ఒక్కొక్కటిగా బయటపడతాయి. వ్యాధి బారిన పడ్డామని గ్రహించేలోపే అది ముదిరిపోతోంది. దీని వల్ల చికిత్స ఖర్చు పెరిగిపోవడంతోపాటు ప్రాణాలు కాపాడటం కష్టంగా మారుతోంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి కిశోర బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం ఉత్తమ పరిష్కారంగా డాక్టర్లు చెబుతున్నారు. 30 ఏళ్ల వయసు దాటిన మహిళలు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను బయట కొనుగోలు చేయాలంటే.. ఒక్కో డోసుకు కనీసం రూ.2 వేల నుంచి గరిష్టంగా రూ.4 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. 15 ఏళ్లు వచ్చిన అమ్మాయిలకు మూడు డోసుల వ్యాక్సిన్ ఇస్తారు. ఇది తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం అవుతుంది. దీంతో ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం వైద్య ఆరోగ్య శాఖ ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. టీకాలు పంపిణీ చేసే సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు.

# తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..



తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పింది. సన్న వడ్లు పండించిన రైతులకు ఇస్తానన్న బోనస్ డబ్బులను విడుదల చేసింది. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులు పండించిన సన్న వడ్లకు బోనస్ కోసం రూ.514.36 కోట్ల నిధులను రిలీజ్ చేసింది. రైతులు సన్న వడ్ల సాగును పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్.. ఒక్కో క్వింటాల్‌కు కనీస మద్దతు ధర కాకుండా అదనంగా రూ.500 అందిస్తోంది. రైతులకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న సన్న వడ్ల బోనస్ డబ్బులను రిలీజ్ చేసింది. గత వానాకాలం (ఖరీఫ్ సీజన్)కు సంబంధించి బకాయి ఉన్న నిధులను తాజాగా విడుదల చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 2.17 లక్షల మంది రైతుల అకౌంట్లలోకి డబ్బులను జమ చేసింది. వీటికి సంబంధించి ఆర్థిక కేటాయింపులు చేసినట్లు తెలంగాణ పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 2025-26 వానాకాలం సీజన్‌లో 2.17 లక్షల మంది రైతులు సన్న వరి పంటను సాగు చేయగా.. వారికి తాజాగా డబ్బులు రిలీజ్ చేసింది. ఈ నిధుల విడుదలతో ఇప్పటివరకు సన్న వడ్ల బోనస్ కోసం రూ.1939.58 కోట్లను విడుదల చేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ తెలిపింది. పంటల సాగును ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ సర్కార్ ఈ సన్న వడ్ల బోనస్ పథకాన్ని తీసుకువచ్చింది. నీళ్లు పుష్కలంగా ఉండటం, రైతులకు వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చే లక్ష్యంలో భాగంగా సన్న వరి సాగును ప్రోత్సహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్వింటాల్‌కు ఇచ్చే కనీస మద్దతు ధరకు తోడుగా.. అదనంగా మరో రూ.500లను బోనస్ ఇస్తుండటంతో తెలంగాణలో సన్న రకాల వడ్ల సాగు భారీగా పెరిగింది. గ్రేడు ఏ రకం ధాన్యం క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను రూ.2,389 గా నిర్ణయించింది. దీనికి అదనంగా రూ.500 బోనస్ అంటే రూ.2889లను సన్న వడ్లకు రేవంత్ సర్కార్ అందిస్తోంది. అయితే గత సీజన్‌కు సంబంధించి రైతులకు సన్న వడ్ల బోనస్ పెండింగ్‌లో ఉండగా.. తాజాగా విడుదల చేసింది. ఈ సన్నాలకు బోనస్ అందించడం వల్ల తెలంగాణ రైతులకు భారీ ఉపశమనం కలుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ బోనస్ డబ్బులు ఇస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు బోనస్ డబ్బులు విడుదల చేయడంతో తెలంగాణ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్తగూడెం మేయర్ పీఠంపై 'ఆటో డ్రైవర్'..







ఒక సాధారణ డ్రైవర్‌గా ప్రస్థానం ప్రారంభించిన ఆ వ్యక్తి.. ఇవాళ ఒక కార్పొరేషన్ మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఆయనే కొత్తగూడెం మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మూడ్ గణేష్. ఇటీవలి ఎన్నికల్లో సీపీఐ అత్యధిక సీట్లు గెలుచుకోవడంతో మేయర్ పీఠాన్ని అధిష్ఠించింది. కార్మికుల హక్కులు, సమస్యలపై పోరాటం చేస్తూ.. పార్టీలో కీలక నేతగా ఎదిగిన ఆయన డ్రైవర్ స్థాయి నుంచి నేడు ఏకంగా మేయర్‌గా ఎన్నికై ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. రాష్ట్రంలో, దేశంలో కమ్యూనిస్ట్ పార్టీలు కనుమరుగు అవుతున్న తరుణంలో.. ఇటీవల జరిగిన తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఎర్ర జెండా రెపరెపలాడింది. అత్యధిక స్థానాల్లో విజయం సాధించిన ఎర్రదండు.. ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే కొత్తగూడెం 20వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్.. మేయర్‌గా ఎన్నికయ్యారు. అయితే ఒకప్పుడు సాధారణ ఆటో డ్రైవర్‌గా ఉన్న మూడ్ గణేష్.. ప్రస్తుతం కొత్తగూడెం మేయర్ కుర్చీపై కూర్చోవడంతో.. ఆయన ప్రస్థానం ఇప్పుడు అందరికీ ఆసక్తికరంగా మారింది. డిప్యూటీ మేయర్‌గా కాంగ్రెస్ పార్టీ తరఫున 8వ డివిజన్ నుంచి గెలిచిన లలిత కుమారి ఎన్నికయ్యారు. అయితే కొత్తగూడెం మేయర్ పీఠాన్ని చెరో రెండున్నరేళ్లు పంచుకోవాలని కాంగ్రెస్, సీపీఐలు నిర్ణయించుకోవడం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. అందులో సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు చెరో 22 స్థానాల్లో గెలిచాయి. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో మేయర్ పదవి ఎవరు చేపడతారు అనేదానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అదే సమయంలో సీపీఐకి బీఆర్ఎస్ మద్దతు ప్రకటించడంతో.. మరింత ఆసక్తికరంగా మారింది. ఆ తర్వాత కాంగ్రెస్, సీపీఐ మధ్య సుదీర్ఘంగా జరిగిన చర్చల అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను చెరో రెండున్నరేళ్లు పంచుకోవాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగానే తొలుత సీపీఐ తరఫున మూడ్ గణేష్ మేయర్ పీఠంపై కూర్చున్నారు. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన మూడ్ గణేష్ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. ఒకప్పుడు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగించిన మూడ్ గణేష్. ప్రైవేట్ వాహనాలకు డ్రైవర్‌గా పనిచేశారు. ఒకవైపు డ్రైవర్‌గా పనిచేస్తూనే.. మరోవైపు.. కార్మికుల సమస్యలపై పోరాటం చేసేవారు. ఏఐటీయూసీ అనుబంధ డ్రైవర్ల యూనియన్‌లో చాలా యాక్టివ్‌గా పాల్గొనే మూడ్ గణేష్.. కార్మికుల హక్కుల కోసం ఆందోళనలు, నిరసనలు చేసేవారు. అలా క్షేత్రస్థాయిలో వచ్చిన గుర్తింపుతో సీపీఐ పార్టీలో మూడ్ గణేష్.. బలమైన నేతగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. సీపీఐలో ఒక సామాన్య కార్యకర్తగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి ఇటీవలి ఎన్నికల్లో కార్పొరేటర్‌గా గెలిచి.. ప్రస్తుతం మేయర్ పదవిని దక్కించుకున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మొత్తంగా 58 స్థానాల్లో పోటీ చేసింది. ముందస్తు పొత్తులో భాగంగా సీపీఎం పార్టీకి రెండు స్థానాలు కేటాయించింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా పొత్తులో ఉన్న సీపీఐ, కాంగ్రెస్.. కొత్తగూడెంలో మాత్రం విడివిడిగా పోటీ చేశాయి. కాంగ్రెస్ పార్టీ తమకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని తీవ్ర అసంతృప్తితో సీపీఐ వేరుగా బరిలోకి దిగింది. మొత్తం 57 స్థానాల్లో పోటీ చేసిన సీపీఐ.. 22 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 8, ఇండిపెండెంట్లు 6, బీజేపీ, సీపీఎం చెరో డివిజన్‌లలో గెలిచాయి.

# ఇంట్లోనే ఉల్లిపాయల్ని పండించొచ్చు,



ఇంట్లో మొక్కల్ని పెంచుకోవడం చాలా మంది హాబీగా ఉంటుంది. చాలా మంది విత్తనాలు నాటడం దగ్గర నుంచి మొక్కల పెరిగే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ఇక, కూరగాయలు మొక్కలు పెంచే వాళ్లు చాలా మంది ఉన్నారు. అయితే, ఇంట్లో ఉల్లిపాయల్ని పెంచడం మనం తక్కువ గమనించే ఉంటాం. చాలా మందికి ఉల్లిపాయల్ని పెంచే ప్రాసెస్ సరిగ్గా తెలియదు. అలాంటి వారి కోసం సింపుల్ పద్ధతిని ఇప్పుడు చెప్పుకోబోతున్నాం. ఈ సింపుల్ ప్రాసెస్‌తో ఇంట్లోనే ఉల్లిపాయల్ని పెంచుకోవచ్చు. ఈ రోజుల్లో చాలా మంది గార్డెనింగ్ ఇష్టపడుతున్నారు. ఇంట్లో లేదా పెరట్లో ఏ చిన్న ప్లేసు దొరికినా మొక్కల్ని పెంచుతున్నారు. ముఖ్యంగా పూలు, కూరగాయల మొక్కల్ని పెంచుతున్నారు. అయితే, ఇంట్లో చాలా మంది ఉల్లిపాయల్ని పెంచుకోరు. మార్కెట్ నుంచే ఉల్లిపాయల్ని కొని తెచ్చుకుంటారు. అయితే, కొన్ని పద్ధతులు ఫాలో అయితే ఇంట్లోనే ఉల్లిపాయల్ని ఎక్కువగా పండించవచ్చు. మీకు కూడా కిచెన్ గార్డెన్ లేదా టెర్రస్ గార్డెన్‌పై ఆసక్తి ఉంటే.. ఇంట్లోనే సులువుగా ఉల్లిపాయల్ని పెంచుకోవచ్చు. అంతేకాకుండా ఎటువంటి రసాయన ఎరువులు లేకుండా ఉల్లిపాయల్ని పెంచుకోవచ్చు. ఇంట్లోనే సులువుగా ఉల్లిపాయల్ని ఎలా పెంచుకోవాలో స్టెప్ టు స్టెప్ గైడ్ ఇప్పుడు తెలుసుకుందాం.

# హంగ్ మున్సిపాలిటీల్లో వీడని చిక్కుముడి..




రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలు కారణాల వల్ల ఈ 11 పురపాలికల్లో ఎన్నికలు వాయిదా పడినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అయితే వీటికి మళ్లీ ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారు అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. దీంతో గత కొన్ని రోజులుగా సాగుతున్న సస్పెన్స్ వీడలేదు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ముగిసినా.. ఇంకా పూర్తి స్థాయిలో పరిస్థితులు చక్కబడలేదు. ఈనెల 11వ తేదీన మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా.. ఈనెల 13వ తేదీన వెలువడ్డాయి. అయితే చాలా ప్రాంతాల్లో హంగ్ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఏర్పడటంతో.. అక్కడ ఎవరు మేయర్, చైర్మన్ పీఠాలను దక్కించుకుంటారు అనే ఉత్కంఠ కొనసాగింది. ఈ నేపథ్యంలోనే ఇవాళ ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత మేయర్, చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. కానీ వేర్వేరు కారణాల వల్ల రాష్ట్రంలోని 11 పురపాలికల్లో చైర్మన్ ఎన్నిక ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ వాయిదా పడిన 11 మున్సిపాలిటీల్లో జనగామ, ఇల్లందు, సుల్తానాబాద్, కాగజ్‌నగర్, ఇబ్రహీంపట్నం, కేతనపల్లి, జహీరాబాద్, ఖానాపూర్, ఇంద్రేశం, డోర్నకల్, తొర్రూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. అయితే ఈ 11 మున్సిపాలిటీల్లో తిరిగి ఎప్పుడు చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తారు అనేది మాత్రం ఇంకా ఎన్నికల అధికారులు క్లారిటీ ఇవ్వలేదు. ఇక రేపు (మంగళవారం) ఈ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇక రాష్ట్రంలో సంచలనం రేపిన జనగామ మున్సిపాలిటీలో చిత్రమైన పరిస్థితి నెలకొంది. జనగామలోని 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 12 వార్డుల్లో విజయం సాధించగా.. దాని మిత్రపక్షమైన సీపీఎం ఒక వార్డును దక్కించుకుంది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు కూడా 13 సీట్లలో గెలిచింది. మరో నలుగురు ఇండిపెండెంట్లు కూడా గెలిచారు. ఇక ఎక్స్ అఫీషియో సభ్యులుగా కాంగ్రెస్ నేత, భువనగరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.. బీఆర్ఎస్ నేత, జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఓటు నమోదు చేసుకున్నారు. దీంతో మళ్లీ ఇరుపార్టీలకు సమానంగా చెరో 14 ఓట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు దృష్టి మొత్తం ఇండిపెండెంట్ కౌన్సిలర్లపై పడింది. నలుగురు స్వతంత్ర అభ్యర్థుల్లో కాంగ్రెస్‌కు ఇద్దరు, బీఆర్ఎస్‌కు ఇద్దరు మద్దతు తెలుపుతున్నట్లు ప్రచారం జరగడంతో జనగామ మున్సిపల్ రాజకీయాలు మరింత ఉత్కంఠను రేపుతున్నాయి.



## హోటల్లో లవర్‌తో దొరికిపోయిన పాండ్యా!



టీమ్ ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అంటేనే స్టైల్, యాటిట్యూడ్.. ఇప్పుడు దానికి 'కాంట్రవర్సీ' కూడా తోడైంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో హై-వోల్టేజ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమవుతుంటే, అందరూ ప్రాక్టీస్ సెషన్లలో బిజీగా ఉంటే.. మనోడు మాత్రం వాలెంటైన్స్ డే మూడ్‌లో మునిగిపోయాడు. కొలంబోలోని ఒక లగ్జరీ హోటల్ లాబీలో తన గర్ల్‌ఫ్రెండ్ మహిక శర్మతో కలిసి హార్దిక్ చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. నిజానికి బీసీసీఐ నిబంధనల ప్రకారం.. విదేశీ పర్యటనల్లో ఉన్నప్పుడు ప్లేయర్స్ తమ ఫ్యామిలీ మెంబర్స్‌ని లేదా పార్ట్‌నర్స్‌ని వెంట ఉంచుకోవడానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. ముఖ్యంగా వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీల సమయంలో 'నో ఫ్యామిలీ' పాలసీని బోర్డు స్ట్రిక్ట్‌గా అమలు చేస్తోంది. కానీ, హార్దిక్ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా వాలెంటైన్స్ డే సెలబ్రేషన్స్ కోసం గర్ల్‌ఫ్రెండ్‌ను ఏకంగా కొలంబోకే రప్పించేశాడు. ఇది చూసిన నెటిజన్లు "మ్యాచ్ ముఖ్యం భయ్యా.. ముచ్చట్లు కాదు" అంటూ ట్రోల్ చేస్తున్నారు. ఇక ఈ కాంట్రవర్సీకి ఆజ్యం పోస్తూ హార్దిక్ మెడపై ఒక కొత్త టాటూ దర్శనమిచ్చింది. ఇంగ్లీష్ అక్షరం ((('వీ'))) ని తన మెడ వెనుక భాగంలో పర్మనెంట్‌గా వేయించుకున్నాడు. ఇది తన లేడీ లవ్ 'మహిక' పేరులోని మొదటి అక్షరమేనని క్లారిటీ వచ్చేసింది. గతంలో తన మాజీ భార్య నటాషా కోసం కూడా ఇలాగే టాటూలు వేయించుకున్న హార్దిక్, ఇప్పుడు అంతకంటే స్పీడ్‌గా కొత్త రిలేషన్‌లో దూసుకుపోతుండటం హాట్ టాపిక్‌గా మారింది.

### ఆట కంటే ప్రేమే ప్రాధాన్యమా?

ఇటీవల ఒక ఇంటర్వ్యూలో హార్దిక్ మాట్లాడుతూ.. "ఆమె నా జీవితంలోకి వచ్చాక అన్నీ శుభాలే జరుగుతున్నాయి.. నా సక్సెస్ క్రెడిట్ ఆమెదే" అంటూ ఓపెన్‌గా చెప్పేశాడు. అయితే, పాకిస్థాన్‌తో కీలక మ్యాచ్ ముందు ఇలా లవర్‌తో టైమ్ పాస్ చేయడంపై ఫ్యాన్స్ సీరియస్ అవుతున్నారు. "గ్రౌండ్‌లో పెర్ఫార్మెన్స్ ఇస్తావా? లేక హోటల్ లాబీలో విన్యాసాలు చేస్తావా?" అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. ఈ వ్యవహారంపై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుందా? లేక హార్దిక్ తన ఆటతో అందరి నోళ్లు మూయిస్తాడా? అనేది చూడాలి!

## అభిషేక్ శర్మ వరుస డకౌట్లు..

ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026లో వరుసగా డక్‌లు ఎదుర్కొంటున్న అభిషేక్ శర్మపై విమర్శలు పెరుగుతున్న వేళ, మాజీ కోచ్ రవి శాస్త్రి అతడికి అండగా నిలిచాడు. ఫామ్ తాత్కాలికమేనని, కాస్త ఓపికతో ఆడితే మళ్లీ పుంజుకుంటాడని చెప్పాడు. ఈ టీ20 వరల్డ్‌కప్‌లో అభిషేక్ వరుసగా డకౌట్లు కావడం విశేషం. మరోవైపు ఇషాన్ కిషన్ అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. భారత్ సూపర్ 8 దశకు చేరడంతో అభిషేక్‌కు ఫామ్ తిరిగి తెచ్చుకునే అవకాశాలు ఉన్నాయి. టీ20 వరల్డ్ కప్ 2026లో భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రస్తుతం ఫామ్ సమస్యతో సతమతమవుతున్నాడు. టోర్నీలో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌లలో వరుసగా డకౌట్‌లు కావడం అతడిపై ఒత్తిడిని పెంచింది. చివరి ఆరు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో నాలుగు సార్లు సున్నాకే అవుట్ కావడం అభిమానులను నిరాశపరిచింది. ముఖ్యంగా పాకిస్తాన్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో తొలి ఓవర్‌లోనే వికెట్ కోల్పోవడం చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో యువ ఆటగాడిపై విమర్శలు పెరిగినా, మాజీ భారత కోచ్ రవిశాస్త్రి మాత్రం అభిషేక్‌కు అండగా నిలిచాడు. "అభిషేక్‌కు ఇది తాత్కాలిక ఫేజ్ మాత్రమే. ఇలాంటి పరిస్థితులు ప్రతి క్రికెటర్ జీవితంలో వస్తాయి. అతడు కాస్త ఓపిక పట్టాలి. తన ఆటకు కాస్త సమయం ఇవ్వాలి. అలా చేస్తే మళ్లీ ఫామ్‌లోకి వస్తాడు" అని రవిశాస్త్రి అన్నాడు. అభిషేక్ శర్మ ఆఖరి ఆరు టీ20 ఇన్నింగ్స్‌లను ఒకసారి పరిశీలిస్తే.. మొత్తం మీద 98 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ సిరీస్‌లో రెండు సార్లు డకౌట్ అయ్యాడు. టీ20 వరల్డ్‌కప్‌లో ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ సున్నా పరుగులకే పెవిలియన్ బాట పట్టాడు. ఆఖరి ఆరు ఇన్నింగ్స్ వివరాలు.. 0(1), 68 (20), 0(1), 30(16), 0(1), 0(4). అభిషేక్ స్టైల్ గురించి కూడా శాస్త్రి వివరించారు. హై రిస్క్ ఉ హై రివార్డ్ విధానంలో ఆడే ఆటగాడిగా, కొన్నిసార్లు తొందరగా అవుట్ కావడం సహజమని తెలిపాడు. అయితే, అతడికి కొన్ని బంతులు ఆడి సెటిల్ అయిన తర్వాత భారీ షాట్లు ఆడే సామర్థ్యం ఉందన్నాడు. "అతడు మొదట కొన్ని డాట్ బాల్స్ ఎదుర్కొన్నా, తర్వాత వాటిని సిక్సర్లు, ఫోర్లుగా మార్చగలడు. అది అతడి ప్రత్యేకత" అని శాస్త్రి చెప్పాడు. ఈ మ్యాచ్‌లో అభిషేక్ విఫలమైనా, అతడి ఓపెనింగ్ పార్ట్‌నర్ ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన చేశాడు. కఠినమైన పిచ్‌పై 40 బంతుల్లో 77 పరుగులు చేసి జట్టుకు బలమైన స్కోర్ అందించాడు. "ప్రస్తుతం ఇషాన్ డ్రీమ్ ఫామ్‌లో ఉన్నాడు. ఆ పిచ్‌పై దాదాపు 200 స్ట్రైక్ రేట్‌తో ఆడటం అసాధారణం" అని శాస్త్రి అన్నాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 175 పరుగులు చేసి, పాకిస్తాన్‌ను 114 పరుగులకే ఆలౌట్ చేసింది. ఈ విజయంతో టీమిండియా సూపర్ 8లో అడుగుపెట్టింది. కీలక దశల్లో అబిషేక్ తిరిగి పుంజుకుంటే, అది జట్టుకు భారీ బలం అవుతుంది. అతడు తన సహజమైన అటాకింగ్ ఆటతో మళ్లీ మ్యాచ్ విన్నర్‌గా మారతాడని టీమ్ మేనేజ్‌మెంట్ కూడా ఆశాభావం వ్యక్తం చేస్తోంది.



# భారత్ దెబ్బ.. పాక్ అబ్బా!



భారీ హైప్‌తో మొదలైన భారత్ - పాక్ మ్యాచ్ వన్ సైడ్‌గా జరిగింది. టీమిండియా బౌలింగ్ విభాగం ముందు పాకిస్తాన్ బ్యాటర్లు చేతులెత్తేయడంతో టీమిండియా ఘన విజయం సాధించింది. కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో సల్మాన్ అలీ అఘా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తొలుత భారత్ బ్యాటింగ్‌కి రాగా.. ఇషాన్ కిషన్ విధ్వంసంతో భారత్ 175/6 భారీ స్కోర్ చేసింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ 114 పరుగులకు ఆలౌట్ అయింది. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్‌పై భారత్ విజయాల పరంపరం కొనసాగుతోంది. కొలంబో వేదికగా జరిగిన భారత్ - పాక్ గ్రూప్ మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించగా.. పాకిస్తాన్ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. టీమిండియా నిర్దేశించిన 176 పరుగుల లక్ష్యం ముందు తేలిపోయిన పాక్ కేవలం 114 పరుగులకే ఆలౌట్ అయింది. కొలంబోలోని ఆర్.ప్రేమదాస్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ జట్టు కెప్టెన్ బౌలింగ్ ఎంచుకుని, భారత్‌ను బ్యాటింగ్‌కి ఆహ్వానించాడు. అభిషేక్ శర్మను డకౌట్ చేసి సక్సెస్ అయిన పాక్.. ఆ తర్వాత ఇషాన్ కిషన్ విధ్వంసం ముందు తట్టుకోలేకపోయింది. ఇషాన్ కిషన్ పవర్‌ఫుల్ షాట్స్‌తో పాక్ బౌలర్లను చితకబాదాడు. ఆఖర్లో రింకూ సింగ్, శివమ్ దూబే బౌండరీలు బాదడంతో టీమిండియా ఏడు వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్‌ను భారత బౌలర్లు ఆరంభంలోనే దెబ్బ తీశారు. తొలి ఓవర్‌లోనే షాహిబ్‌జాదా ఫర్హాన్‌ను హార్దిక్ పాండ్యా పెవిలియన్‌కు పంపి ఓవర్‌ని మేడిన్ చేశాడు. ఆ తర్వాత ఓవర్‌లో జస్ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు తీసి పాక్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఇక పవర్ ప్లేలోనే బాబర్ ఆజామ్‌ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేయడంతో పాక్ 4.5 ఓవర్లలో కేవలం 34 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. పాక్ టాప్ ఆర్డర్ కుప్పకూలిన తర్వాత ఆ జట్టు కీపర్ ఉస్మాన్ ఖాన్ అభిమానుల్లో ఆశలు రేకెత్తించాడు. టీమిండియా బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శిస్తూ స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. హాఫ్ సెంచరీకి దగ్గరగా వెళ్తున్న సమయంలో అక్షర్ పటేల్ బౌలింగ్‌లో షాట్‌కి ప్రయత్నించి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 34 బంతుల్లో ఆరు ఫోర్లు, 1 సిక్సర్‌తో 44 పరుగులు చేశాడు. 73 పరుగుల వద్ద ఉస్మాన్ ఖాన్ అవుటవ్వగా.. ఆ వెంటనే ఐదు పరుగుల తేడాతో మరో రెండు వికెట్లను పాక్ కోల్పోయింది. మొహమ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ వెంటవెంటనే పెవిలియన్‌కు వెళ్లారు. దాంతో పాకిస్తాన్ 78 పరుగులకు 7 వికెట్లు కోల్పోయింది. ఇక ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోవడంతో పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌట్ అయింది. టీమిండియా బౌలర్లలో హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలో రెండు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ చెరో వికెట్ దక్కించుకున్నారు.



## భారత్ చేతిలో ఓటమి తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో పాక్ ఆటగాళ్ల కన్నీళ్లు?



భారత్‌తో జరిగిన టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో 61 పరుగుల తేడాతో ఓడిన తర్వాత పాకిస్తాన్ జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో తీవ్ర నిరాశ నెలకొందని హెడ్ కోచ్ మైక్ హెస్సెన్ చెప్పాడు. ఆటగాళ్లు భావోద్వేగంగా కుంగిపోయారని తెలిపాడు. ఇషాన్ కిషన్ అద్భుత ఇన్నింగ్స్, బుమ్రా దెబ్బతో పాక్ పతనం అయింది. అయినా టోర్నీలో ఇంకా ఆశ ఉందని హెస్సెన్ నమ్మకం వ్యక్తం చేశాడు. పాకిస్తాన్ తన చివరి మ్యాచ్‌ను నమీబియాతో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే సూపర్ 8కి అవకాశం దక్కుతుంది. భారత్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో ఘోర ఓటమి తర్వాత పాకిస్తాన్ జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో తీవ్ర నిరాశ వాతావరణం నెలకొందని హెడ్ కోచ్ మైక్ హెస్సెన్ చెప్పాడు. కొలంబోలోని ఆర్.ప్రేమదాస క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన టీ20 వరల్డ్‌కప్ 2026 గ్రూప్ మ్యాచ్‌లో భారత్ చేతిలో పాకిస్తాన్ 61 పరుగుల తేడాతో ఓడిపోయింది.మ్యాచ్ అనంతరం హెస్సన్ మాట్లాడుతూ "డ్రెస్సింగ్ రూమ్‌లో అందరూ చాలా నిరాశలో ఉన్నారు. ఈ మ్యాచ్ పాకిస్థాన్‌కు ఎంత ముఖ్యమో ఆటగాళ్లకు తెలుసు. అందుకే ఈ ఓటమి వాళ్లను మానసికంగా బాగా దెబ్బతీసింది" అని తెలిపాడు. భారత్ ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ అద్భుతంగా 77 పరుగులు చేసి జట్టును నిలబెట్టాడు. తొలి ఓవర్లోనే అభిషేక్ శర్మ అవుటైనా, కిషన్ పోరాటంతో స్కోరు మెరుగైంది. తర్వాత సూర్యకుమార్ యాదవ్ (32), శివమ్ దూబే (27) కీలక పాత్ర పోషించారు. దాంతో భారత్ 175/7 స్కోరు సాధించింది. 176 పరుగుల లక్ష్య చేధనలో పాకిస్తాన్ బ్యాటర్ ఆర్డర్ ఘోరంగా కుప్పకూలిపోయింది. భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా దెబ్బకు రెండో ఓవర్లోనే సైమ్ అయూబ్, కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా పెవిలియన్ చేరారు. దాంతో పాకిస్తాన్ 13 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. తర్వాత ఉస్మాన్ ఖాన్ 44 పరుగులతో కొంత పోరాటం చేసినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఇది భారత్‌పై వారి మూడో అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంపై హెస్సన్ స్పందిస్తూ "ఆరంభంలో పిచ్ స్పిన్‌కు సహకరించింది. బంతి బాగా తిరిగింది. మొదట బాగా మొదలెట్టాం. కానీ కిషన్ ఆటతో మ్యాచ్ మాకు దూరమైంది" అని చెప్పాడు. ఈ ఓటమితో వరల్డ్ కప్‌ల్లో భారత్‌పై పాకిస్తాన్ రికార్డు మరింత దిగజారింది. మొత్తం తొమ్మిది మ్యాచ్‌ల్లో ఒక్క విజయం మాత్రమే సాధించింది. ప్రస్తుతం భారత్ వరుసగా మూడో గెలుపుతో సూపర్ 8కు అర్హత సాధించింది. చివరిగా హెస్సన్ మాట్లాడుతూ "మేం మళ్లీ నిలదొక్కుకోవాలి. రెండు మూడు రోజుల్లో మరో మ్యాచ్ ఉంది. ఇప్పటివరకు మేం మంచి క్రికెట్ ఆడాం. ఇంకా టోర్నీలో బలంగా తిరిగి రావచ్చు" అని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రూప్ స్టేజ్‌లో పాకిస్తాన్ నమీబియాతో చివరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ పాక్‌కు అత్యంత కీలకంగా మారింది. ఆ మ్యాచ్‌లో గెలిస్తేనే పాక్ సూపర్ 8కి చేరే అవకాశం ఉంటుంది.

## ఆ వరల్డ్‌కప్‌ల సీన్ రిపీట్ అవుతుందా?

ఐసీసీ టీ - 20 వరల్డ్‌కప్ 2026లో పాకిస్తాన్‌పై టీమిండియా 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మహాశివరాత్రి రోజు పాకిస్తాన్‌పై భారత్ గెలిస్తే ఆ టోర్నీలో టీమిండియాకు ఇబ్బందులు తప్పవు అన్న ప్రశ్న ఇప్పుడు అందర్నీ కలచివేస్తోంది. ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ చరిత్రలో 2003, 2015లో ఫిబ్రవరి 15నే భారత జట్టు రెండు సార్లు పాక్‌తో తలపడింది. ఈ రెండు మ్యాచ్‌లలో భారత్ విజయం సాధించినా.. ఫైనల్, సెమీస్‌లో ఆసీస్‌పై ఓడిపోయింది. మహాశివరాత్రి రోజు పాకిస్తాన్ జట్టును టీమిండియా జాగారం చేసేలా చేసింది. అలా ఇలా కాదు ఇంకో టీ20 వరల్డ్ కప్ వరకూ గుర్తుండిపోయేలా పాక్‌ను భారత్ ఓడించింది. రణరంగం.. మినీ యుద్ధంలా సాగుతుంది అనుకున్న కొలంబో మ్యాచ్ చప్పగా సాగింది. భారత్ వన్ సైడ్‌గా గెలిచి ఐసీసీ వేదికలపై తామే నెంబర్ వన్ అని మరోసారి చాటిచెప్పింది. అంతా బాగుంది కానీ.. ఈ శివరాత్రి రోజు పాకిస్తాన్‌పై గెలిచిన ప్రతిసారీ టీమిండియాకు చేదు అనుభవాలే ఎదురయ్యాయి. కొంపదీసి ఈ ఏడాది కూడా అలానే జరుగుతుందా? అని కొందరు ఫ్యాన్స్ భయపడుతున్నారు. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026లో భాగంగా కొలంబో ఆర్.ప్రేమదాస క్రికెట్ స్టేడియం వేదికగా భారత్ - పాక్ మధ్య రసవత్తర పోరు సాగింది. ఈ మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారత జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 175 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ 77 పరుగులతో విధ్వంసం సృష్టించగా.. కెప్టెన్ సూర్య వికెట్లు పడకుండా జాగ్రత్త పడ్డాడు. అనంతరం 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్‌ను కేవలం 114 పరుగులకే భారత్ ఆలౌట్ చేసి 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సరిగ్గా 11 సంవత్సరాల కిందట ఇదే తేదీన అంటే ఫిబ్రవరి 15న వన్డే వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్‌ను టీమిండియా ఓడించింది. 2003 వన్డే వరల్డ్‌కప్ సమయంలోనూ మహాశివరాత్రిరోజునే ఇండియా - పాకిస్తాన్ మ్యాచ్ జరిగింది. అప్పుడు కూడా టీమిండియా ఘన విజయం సాధించింది.



ఫిబ్రవరి 15న జరిగిన మూడు ఐసీసీ వరల్డ్‌కప్ మ్యాచ్‌లలోనూ భారత్ విజయం సాధించింది. అయితే, గతంలో జరిగిన రెండు టోర్నీల్లో ముఖ్యంగా 2003 వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ ఫైనల్ వరకూ వెళ్లి ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలయింది. అదేవిధంగా 2015 వరల్డ్‌కప్ సెమీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలోనే భారత్ పరాజయం పాలయింది. ఈ రెండు టోర్నమెంట్‌లలో ఆస్ట్రేలియానే ఛాంపియన్‌గా నిలిచింది. మరి ఇప్పుడు అదే ఫిబ్రవరి 15న భారత్ పాకిస్తాన్‌ను ఓడించింది. ఈ ఏడాది కూడా కీలక మ్యాచ్‌లో ఆసీస్ భారత్‌ను ఓడించనుందా? అంటూ ఒక అనుమానం పుట్టుకొచ్చింది. ఒకవేళ అదే జరిగితే ఫ్యాన్స్ హార్ట్ బ్రేక్ కావడం ఖాయం. కానీ నిజంగా ఈ సారి పాత సెంటిమెంట్ రిపీట్ అవుతుందా? లేదా? అన్నది మాత్రం అనుమానమే!





# గుర్రం మీది నుంచి కిందపడ్డ ప్రభాస్..






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ' సినిమా షూటింగ్‌లో స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో కింద పడిపోవడంతో ఆయన చేతులకు చిన్న గాయాలు అయ్యాయని సినీ వర్గాలు వెల్లడించాయి. వెంటనే చిత్ర బృందం ప్రథమ చికిత్స అందించగా, ఎలాంటి ఆందోళన అవసరం లేదని తెలిపింది. ఒకటి రెండు రోజుల విశ్రాంతి తర్వాత ప్రభాస్ మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని సమాచారం. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. రెబల్ స్టార్ కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టి ప్రస్తుతం ఇండియాలోనే బిగ్గెస్ట్ సూపర్‌స్టార్‌గా ప్రేక్షకులతో నీరాజనాలు అందుకుంటున్నాడు ప్రభాస్ . భారీ బడ్జెట్ సినిమాలు, పాన్ ఇండియా రిలీజ్‌లు, దేశవ్యాప్తంగా అభిమానుల మద్దతుతో ఆయనకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. సినిమాల రిజల్ట్స్‌తో సంబంధం లేకుండా వందల కోట్ల రూపాయల వసూళ్లు రాబట్టడం ప్రభాస్‌కే చెందిందని ట్రేడ్ వర్గాలు చెబుతుంటాయి. గ్లోబల్ మార్కెట్‌ని టార్గెట్ చేసే కథలతో ముందుకు సాగుతున్న ప్రభాస్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇలాంటి సమయంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రం ' ఫౌజీ ' షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం జరిగినట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. చిత్ర బృందం వెంటనే అప్రమత్తమై ప్రథమ చికిత్స అందించిందని, గాయాలు తీవ్రంగా లేవని సమాచారం. వైద్యులు ఒకటి రెండు రోజుల విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటారని చిత్ర వర్గాలు వెల్లడించాయి. ఈ వార్తతో అభిమానులు మొదట ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. 'సీతారామం'తో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత భారీ స్థాయిలో ఎమోషన్స్‌తో కూడిన యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని టాక్. ముఖ్యంగా గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని చెబుతున్నారు. భారీ సెట్స్, విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారట. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది. టెక్నికల్‌గా కూడా 'ఫౌజీ' బలంగా ఉండనుంది. ఈ చిత్రం ఈ ఏడాది చివర్లో విడుదలయ్యే అవకాశముందని ట్రేడ్ వర్గాల అంచనా. ఇక ప్రభాస్ సినిమాల లైనప్ విషయానికి వస్తే 'ఫౌజీ' తర్వాత ఆయన 'స్పిరిట్' చిత్రంలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. పోలీస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'స్పిరిట్' షూటింగ్ త్వరలో ప్రారంభమయ్యే అవకాశముండగా... వచ్చే ఏడాది మార్చి 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. త్రిప్తి దిమ్రీ హీరోయిన్‌గా నటిస్తుండగా టి-సిరీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. మొత్తానికి, స్వల్ప గాయంతో బయటపడ్డ ప్రభాస్ త్వరలోనే మళ్లీ ఉత్సాహంతో షూటింగ్‌లోకి రానున్నారు. ఈ ఏడాది 'ది రాజా సాబ్'తో నిరాశపరిచిన ప్రభాస్ చేతిలో ప్రస్తుతం ఫౌజీ, స్పిరిట్, సలార్ 2, కల్కి 2 చిత్రాలు ఉన్నాయి. ఈ భారీ చిత్రాలతో ఆయన రేంజ్ మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# 'నాకు ఈ దేశంలోనే ఉండాలనుంది'..



బాలీవుడ్ నటి తాప్సీ పన్ను తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చేసిన సెటైరికల్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో రాపిడ్ ఫైర్ రౌండ్ సందర్భంగా "మోదీనా? రాహుల్ గాంధీనా?" అనే ప్రశ్నకు స్పందించిన ఆమె, మోదీ ఫోటో వైపు చూపిస్తూ నమస్కారం చేసి "నాకు ఇంకా ఈ దేశంలోనే ఉండాలనుంది" అంటూ చమత్కరించారు. ఈ వ్యాఖ్యను చాలామంది సెటైర్‌గా భావిస్తున్నారు. కొందరు ఆమె ధైర్యాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు విమర్శలు చేస్తున్నారు. వైవిధ్యమైన పాత్రలతో సౌత్ నుంచి బాలీవుడ్ వరకూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి తాప్సీ పన్ను. 2010లో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'ఝుమ్మంది నాదం'తో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమె... మిస్టర్ పర్ఫెక్ట్, వీర, మొగుడు, దరువు, షాడో, గుండెల్లో గోదారి వంటి చిత్రాల్లో నటించారు. అయితే తెలుగులో ఆశించిన స్థాయి సక్సెస్ రాకపోవడంతో, ఆమె బాలీవుడ్ వైపు దృష్టి మళ్లించారు. టాలీవుడ్‌లో గ్లామర్ పాత్రలతో రెచ్చిపోగా హిందీలో మాత్రం కథా ప్రాధాన్యత గల పాత్రలను ఎంచుకుంటూ తన నటనతో గుర్తింపు సంపాదించారు. పింక్, నామ్ షబానా, థప్పడ్, ముల్క్ వంటి చిత్రాలతో ఆమె ప్రతిభను నిరూపించుకున్నారు. లేడీ ఓరియెంటెడ్ కథలను ఎంచుకోవడం ఆమె ప్రత్యేకతగా మారింది. ఏ విషయంపై అయినా నిర్భంగా మాట్లాడే తాప్సీ కొంతకాలం క్రితం టాలీవుడ్‌పై చేసిన కామెంట్స్ సెన్సేషన్‌గా మారాయి. అదే తరహాలో తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఆమె చేసిన కామెంట్స్ కలకలం రేపుతున్నాయి. తాజాగా ఓ న్యూస్ ఛానల్ ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ, రాపిడ్ ఫైర్ రౌండ్‌లో రాజకీయాలకు సంబంధించిన ప్రశ్నను ఎదుర్కొన్నారు. "మీకు ఇష్టమైన రాజకీయ నాయకుడు ఎవరు? నరేంద్ర మోదీనా? రాహుల్ గాంధీనా?" అనే ప్రశ్నకు ఆమె ఇచ్చిన సమాధానం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రశ్న వినగానే నవ్విన తాప్సీ, మోదీ ఫోటో వైపు చూపిస్తూ చేతులు జోడించి నమస్కారం చేశారు. అనంతరం "నాకు ఇంకా ఈ దేశంలోనే ఉండాలని ఉంది" అంటూ చమత్కారంగా వ్యాఖ్యానించారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలను చాలామంది వ్యంగ్యంగా తీసుకుంటూ వీడియోలను షేర్ చేస్తున్నారు. మోదీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఈ దేశంలో ఉండనివ్వరన్న ఉద్దేశంతోనే తాప్సీ అలా మాట్లాడిందని కొందరు అభిప్రాయపడుతున్నారు. సెలబ్రిటీలు సాధారణంగా రాజకీయ ప్రశ్నలపై ఆచితూచి స్పందిస్తారు. అయితే తాప్సీ మాత్రం తనదైన శైలిలో సెటైరికల్‌గా సమాధానం ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమె చమత్కారాన్ని మెచ్చుకుంటూ పరిస్థితిని స్మార్ట్‌గా హ్యాండిల్ చేశారని అభిప్రాయపడుతుంటే, మరికొందరు ఈ వ్యాఖ్యలను రాజకీయంగా విశ్లేషిస్తూ ఆమెను ట్రోల్ చేస్తున్నారు. మరోవైపు ఆమె అభిమానులు మాత్రం తాప్సీ ఎప్పటిలాగే బోల్డ్‌గా మాట్లాడిందని సపోర్ట్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో హీరోయిన్‌లకు సరైన గుర్తింపు ఉండదంటూ గతంలో తాప్సీ షాకింగ్ కామెంట్స్ చేసింది. ఇతర పరిశ్రమలతో పోలిస్తే ఇక్కడ కథలో మహిళా పాత్రలకు ప్రాధాన్యం తక్కువగా ఉంటుందని అభిప్రాయపడింది. తాజాగా తాప్సీ చేసిన "నేను ఇండియాలోనే ఉండాలనుకుంటున్నా" అన్న వ్యాఖ్య సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది.

# ఒక షర్ట్ కొనాలంటే 10 రోజులు ఆలోచించి 10 రివ్యూలు చూస్తా



టాలెంటెడ్ తెలుగమ్మాయి శివానీ నాగారం తన తాజా చిత్రం 'హే భగవాన్' ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' తర్వాత సుహాస్ కి జోడీగా ఆమె నటించిన ఈ సినిమా.. ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో భాగంగా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్న శివానీ.. తన మనీ మేనేజ్మెంట్ స్కిల్స్ గురించి తెలిపింది. తాను డబ్బు విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటానని, ఎక్కడ ఖర్చు చేస్తున్నాం.. ఎవరికి ఇస్తున్నాం అనేది చాలా ఆలోచిస్తానని చెప్పింది. ఇంకా ఆమె ఏం చెప్పిందంటే.. తెలుగు చిత్ర పరిశ్రమలో అవకాశాలు అందుకుంటున్న తెలుగమ్మాయిలలో శివానీ నాగారం ఒకరు. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ యంగ్ బ్యూటీ.. తన సహజమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత 'లిటిల్ హార్ట్స్' చిత్రంతో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. ఇప్పుడు తన మొదటి హీరో సుహాస్ తో కలిసి 'హే భగవాన్' అనే సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయింది. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఇస్తున్న ఇంటర్వ్యూలలో శివానీ పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటోంది. శివానీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తనకు 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఎలా వచ్చిందో తెలిపింది. 'జాతిరత్నాలు' సినిమాలో తాను చేసిన చిన్న పాత్ర చూసి, గీతా ఆర్ట్స్ బ్యానర్ లో నటించే అవకాశం ఇచ్చారని చెప్పింది. "ఆడియన్స్ కి రమ్మని ప్రొడక్షన్ హౌస్ నుంచి కాల్ వస్తే.. చెల్లి క్యారక్టర్ కోసమో, ఫ్రెండ్ రోల్ కోసమో అనుకుని వెళ్లా. నేనొక అవుట్ సైడర్. అసలు హీరో హీరోయిన్లకు ఆడిషన్స్ తీసుకుంటారని నాకు తెలియదు. ఆల్రెడీ వాళ్లు హీరో హీరోయిన్లు అయిపోతారేమో అనుకునేదాన్ని. అప్పటిదాకా నేను ఏం చేయలేదు. 'జాతిరత్నాలు'లో చిన్న బిట్ చూసి పిలిచారంటే, ఏదో జోక్ అనుకున్నాను. ఇలాంటివి మస్త్ విన్నాలే అనుకున్నా. గీతా ఆర్ట్స్ నుంచి ఫార్మల్ గా సినిమాకి సంబంధించిన కాస్టింగ్ వివరాలతో అఫీషియల్ మెయిల్ వచ్చింది. సుహాస్, శరణ్య.. గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థ కదా.. ఒకసారి వెళ్లొద్దాం అనుకున్నాను". "ఆడిషన్ ఇచ్చినవారిలో నేను 72వ అమ్మాయిని. సినిమాలో సెలూన్ షాప్ సీన్ ఇస్తే, యాక్టింగ్ చేసి చూపించా. ఆడిషన్ రూమ్ నుంచి డైరెక్టర్ కూర్చునే రూమ్ కి తీసుకెళ్లారు. స్టోరీ నేరేట్ చేయడం స్టార్ట్ చేశారు. నేను నార్మల్ గా వింటున్నా. ఎవరో అనుకోని మర్చిపోయి ఫ్లోలో చెప్తున్నాడేమో అని డౌట్ వచ్చింది. 10 నిమిషాల తర్వాత నాకెందుకు స్టోరీ చెప్తున్నారని చాలా ఇన్నోసెంట్ గా అడిగా. 'మీకు కూడా కథ తెలియాలి కదా' అని అన్నారు. వావ్.. చిన్న రోల్ కే కథ మొత్తం చెప్తున్నారు అనుకున్నా. స్టోరీ అంతా విన్న తర్వాత, నా పాత్ర ఎక్కడ వస్తుంది అని అడిగా. నన్ను హీరోయిన్ పాత్ర కోసమే వాళ్లు పిలిచారని తర్వాత నాకు తెలిసింది. నేనేమో చిన్న పాత్ర కోసమని వెళ్లా" అని శివానీ తెలిపింది. ఆడిషన్ ఇచ్చిన వారిలో ఆల్రెడీ వేరొక అమ్మాయి ఓకే అయ్యేదని, కానీ చివరకు తనకు ఆ అవకాశం వచ్చిందని చెప్పింది. ఇంట్లో ఉంటే చాలా చిల్ అవుతానని, బయటకు వెళ్లడానికి అస్సలు ఇష్టపడనని శివానీ చెబుతోంది. "నేను హోమ్ బేబీ టైపు. ఇంట్లోనే ఉండి చిల్ అవుతాను. బయటకి వెళ్లి హ్యాంగ్ అవుట్ అవుదామంటే నాకు పెద్ద ఎఫర్ట్. మళ్లీ బట్టలు ఐరన్ చేసుకోవాలి.. మళ్లీ రెడీ అవ్వాలి అని ఆలోచిస్తా. అందుకే ఫ్రెండ్స్ నే ఇంటికి రమ్మని చెప్తా. వాళ్లు కూడా మా ఇంటికి రావడానికే ఎక్కువ ఇష్టపడతారు" అని తెలిపింది. మనీ మేనేజ్‌మెంట్ గురించి కూడా ఆసక్తికర విషయాలు పంచుకుంది. డబ్బుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటానని, దేనికి ఎంత ఖర్చు చేస్తున్నామనేది బాగా ఆలోచిస్తానని చెప్పింది. "నేను మైండ్ లెస్ గా డబ్బులు ఖర్చు చేయను. బట్టలు కూడా చాలా ఆలోచించి కొంటాను. ఒక షర్ట్ కొనాలంటే 10 రోజులు ఆలోచించి, యూట్యూబ్ లో 10 రివ్యూలు చూసి.. వీళ్లని అడిగి వాళ్లని అడిగి కొంటాను. సంపాదిస్తున్నాం కదా అని ఖర్చు చేసేయాలని అనుకోను. నేను అంత ఎడ్డి దాన్ని కాదు. ఎక్కడ ఖర్చు పెడుతున్నా, ఎక్కడ ఇన్వెస్ట్ చేస్తున్నా, ఎక్కడ సేవ్ చేస్తున్నా, ఎవరికి డబ్బులు ఇస్తున్నా.. అనేది చాలా జాగ్రత్తగా చూసుకొని చేస్తా" అని శివానీ నాగారం చెప్పుకొచ్చింది. ఆమె నటిస్తున్న 'హే భగవాన్' సినిమా ఫిబ్రవరి 20న రిలీజ్ కానుంది. మరి ఈ చిత్రం శివానీకి ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.



Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com